ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు జరిగే 'వీర్ బాల్ దివస్ ' జాతీయ కార్యక్రమంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పాల్గొంటారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉగ్రవాద వ్యతిరేక సదస్సును ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

3. బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం ముస్లిమేతరులపై తీవ్ర అకృత్యాలకు పాల్పడుతోందని బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా ఆరోపించారు.

4. భారత్, శ్రీలంక జట్ల మధ్య మహిళల మూడవ టీ 20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఈ రోజు తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది.

**PREZ RASHTRIYA BAL PURASKAR**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగే వీర్ బల్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం, 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 20 మంది పిల్లలను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పురస్కారానికి ఎంపిక అయిన వారు సాహసం, క్రీడలు, సామాజిక సేవతో సహా విభిన్న రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

**PM VEER BAL DIWAS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొ ని ప్రసంగిస్తారు. శ్రీ గురు గోవింద్ సింగ్ జీ చిన్న కుమారులైన సాహిబ్‌జాదే బాబా జోరావర్ సింగ్ జీ , బాబా ఫతే సింగ్ జీల ధైర్యసాహసాలు, త్యాగాలను గౌరవించడానికి 'వీర్ బాల్ దివస్ 'ను పాటిస్తారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 2022లో గురు గోవింద్ సింగ్ జీ ప్రకాష్ పర్వ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదటిసారిగా ప్రకటించారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

**SHAH-ANTI TERROR CONFERENCE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ఉగ్రవాద వ్యతిరేక సదస్సును ప్రారంభి స్తారు. జాతీయ భద్రతను ప్రభావితం చేసే అంశాలు , ఉగ్రవాదం నుండి ఉత్పన్నమయ్యే ముప్పులపై చర్చల కోసం ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమైన కార్యాచరణ దళాలు, సాంకేతిక, చట్టపరమైన, ఫోరెన్సిక్ నిపుణులు రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో చర్చిస్తారని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉగ్రవాద ముప్పుపై సమన్వయ చర్య ల కోసం మార్గాలను అన్వేషించేందుకు వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని కలిగించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుందని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు రోజుల సదస్సును జాతీయ దర్యాప్తు సంస్థ నిర్వహిస్తోంది.

NSD

**PRIME MINISTER NARENDRA MODI**

గత 11 సంవత్సరాలుగా తమ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పౌరుడి సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేస్తోందని, ఎలాంటి వివక్ష లేకుండా అన్ని పథకాల ప్రయోజనాలను వారికి అందిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా, స్వతంత్ర భారతదేశంలోని మహనీయుల వారసత్వాన్ని గౌరవిస్తూ రాష్ట్ర ప్రేరణ

స్థలాన్ని ప్రారంభించిన అనంతరం లక్నోలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు.   ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని,  ఇప్పుడు కోట్లాది మంది పేదలు వాటి ప్రయోజనాలను పొందుతున్నారని అన్నారు.

**ఎస్/బి-పిఎం-శాచురేషన్**

**NSD**

**SHAH ODISHA NAXALISM**

నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందడంలో ఒడిశా రాష్ట్రం ముందు ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సల్ విముక్తి భారత్ లక్ష్య సాధనలో సాధించిన కీలక మైలురాయి గురించి ప్రస్తావిస్తూ మంత్రి... ఒడిశా లోని కందమాల్ లో కీలక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ లో నక్సల్ కేంద్ర కమిటీ సభ్యుడు గణేష్ ఉకే తో సహా ఆరుగురు నక్సలైట్లను మట్టుబెట్టినట్లు కూడా మంత్రి తెలిపారు. 2026  మార్చ్ 31 వ తేదీ నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

**BANGLA - HASINA – MINORITIES**

మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాదేశ్‌లోని ముస్లిమేతరులపై తీవ్ర అకృత్యాలకు పాల్పడుతోందని బంగ్లాదేశ్  మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా  ఆరోపించారు. గత వారం బంగ్లాదేశ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఘటనను ప్రస్తావిస్తూ       హసీనా... అక్రమంగా అధికారాన్ని చేజిక్కించుకున్న ప్రస్తుత పాలక వర్గం  , మత మైనారిటీలను సజీవ దహనం చేయడం వంటి దురాచారాలకు పాల్పడుతోందని అన్నారు. నిన్న క్రిస్మస్ సందర్భంగా ఇచ్చిన సందేశంలో , అన్ని మతాలు , వర్గాల ప్రజలు తమ తమ విశ్వాసాలను ఆచరించే స్వేచ్ఛకు యూనస్ ప్రభుత్వం ఆటంకం కలిగిస్తోందని ఆరోపించారు. ఈ చీకటి

కాలాన్ని బంగ్లాదేశ్ ప్రజలు ఇకపై కొనసాగనివ్వరని తాను గట్టిగా నమ్ముతున్నానని ఆమె అన్నారు. గత ఏడాది ఆగస్టులో హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత దేశంలోని మైనారిటీ వర్గాలపై జరిగిన వరుస దాడుల వల్ల బంగ్లాదేశ్ లోని హిందూ జనాభా ప్రభావితమైంది.

**NSD**

**DELHI - ATAL CANTEEN**

మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా నిన్న దేశ రాజధానిలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా , కేంద్ర మంత్రి మనోహర్ లాల్ 'అటల్ క్యాంటీన్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ... నగరంలోని నిరుపేదలు, కార్మికులు కేవలం 5 రూపాయలకే భోజనం అందించే ఈ పథకాన్ని ఆమె ప్రశంసించారు. 45 క్యాంటీన్లు పనిచేయడం ప్రారంభించాయని , మిగిలిన 55 క్యాంటీన్లు రాబోయే 15 రోజుల్లో తెరుచుకుంటాయని ఆమె తెలిపారు.

బైట్ ... రేఖా గుప్తా

ఇదిలా ఉండగా, ఈ కార్యక్రమం లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుస్తుందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ అన్నారు. ఆకలితో ఎవరూ ఉండకూడదనే అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాన్ని ఈ క్యాంటీన్లు నెరవేర్చడానికి సహాయపడతాయని పేర్కొన్నారు.

**NSD**

**WOMEN'S T20 CRICKET**

తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈరోజు భారత్ , శ్రీలంక జట్ల మధ్య మహిళల మూడవ టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారతజట్టు 2-0 ఆధిక్యంలో ఉంది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ శ్రీలంకను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించగా , మంగళవారం విశాఖపట్నంలో జరిగిన రెండో మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**IMD-WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు తీవ్ర చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ , సిక్కిం, ఉత్తరాఖండ్‌లోని ప్రదేశాలలో కూడా చలిగాలులు వీస్తాయని పేర్కొంది. ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, అరుణాచల్ ప్రదేశ్ , హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ, కాశ్మీర్ , లడఖ్, ఒడిశా, సిక్కిం, పశ్చిమ బెంగాల్ , ఈశాన్య ప్రాంతంలో పగటిపూట చాలా దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**SHUKLA MP-I 26.12.2025**

**PREZ RASHTRIYA BAL PURASKAR**

President Droupadi Murmu will confer the 'Pradhan Mantri Rashtriya Bal Puraskar' on the occasion of Veer Bal Diwas in New Delhi today. The Ministry of Women and Child Development said that this year, 20 children from 18 States and Union Territories have been selected for this honour, who have demonstrated outstanding achievements in diverse fields including Bravery, sports and social service. The Ministry informed that Prime Minister Narendra Modi will also address the children and youth in a national level programme of Veer Bal Diwas. It added that the programme, organized in New Delhi will highlight stories of bravery, resilience, and selfless service. The programme will also witness cultural performances showcasing the country's rich civilisational heritage and the spirit of bravery. Union Minister for Women and Child Development Annpurna Devi, will also attend the programme.

**CB/SAUMYA/SHIVANG/0413**

**SHUKLA MP-I 26.12.2025**

**PM VEER BAL DIWAS**

Prime Minister Narendra Modi will participate in the national programme marking 'Veer Baal Diwas' at Bharat Mandapam in New Delhi today. Prime Minister will address the gathering on the occasion. Awardees of the Pradhan Mantri Rashtriya Bal Puraskar (PMRBP) will also be present during the programme. 'Veer Baal Diwas' is observed to honour the bravery and sacrifice of the Sahibzades - Baba Zorawar Singh Ji and Baba Fateh

Singh Ji - the young sons of Sri Guru Gobind Singh Ji. Their martyrdom, at a tender age, remains one of the most poignant chapters in India's history, symbolising unwavering courage in the face of tyranny. The annual observance was first announced by PM Modi during the Prakash Purab of Guru Gobind Singh Ji in January 2022.

**CB/BHANU/IANS/0350**

**PM-ATAL:**

Prime Minister Narendra Modi has said, for the last 11 years his government has been working hard for the betterment of each and every citizen of the society and giving them benefits of all the schemes without discrimination. The Prime Minister said this while addressing a public rally in Lucknow after inaugurating Rashtra Prerna Sthal on the occasion of the 101st Birth Anniversary of former Prime Minister Atal Bihari Vajpayee and to honour the legacy of luminaries of independent India.

Prime Minister Modi said, saturation of government schemes is the motto of his government and now crores of poor citizens are gaining benefits from them.

**[S/B-PM-SATURATION - 34 SECS]**

**SHUKLA MP-I 26.12.2025**

**SHAH-ANTI TERROR CONFERENCE**

Union Home Minister Amit Shah will inaugurate Anti-Terror Conference in New Delhi today. The Ministry of Home Affairs said that the two day conference is a meeting point for operational forces, technical, legal and forensic experts engaged in counter terrorism for deliberations on issues impacting national security and threats emerging out of terrorism. It added that the key focus of the conference will be on developing synergies among various stakeholders by establishing formal and informal channels for coordinated action against the menace of terrorism.

The Ministry also said that the conference will include sessions on collecting evidence from foreign jurisdictions, digital forensics and data analysis in counter terrorism investigations, emerging hybrid threats to national security among others. The two day conference is being organised by the National Investigation Agency.

**CB/SHIVANG/0400**

**SHUKLA MP-I 26.12.2025**

**DELHI - ATAL CANTEEN**

Delhi Chief Minister Rekha Gupta and Union Minister Manohar Lal inaugurated the 'Atal Canteen' in the national capital, on the occasion of the 101st birth anniversary of former Prime Minister Atal Bihari Vajpayee yesterday. Addressing the media, the Delhi Chief Minister hailed it as a major scheme for the needy and working people in the city, where they can have a meal for just 5 rupees. She informed that 45 canteens have started operating today while the remaining 55 canteens will open in the next 15 days.

**[ SB - Rekha Gupta / ANI ]**

Meanwhile, Mr Lal said, this initiative will benefit millions of people. He noted that these canteens will help fulfil Atal Bihari Vajpayee's vision that no one should go to bed hungry.

**[ SB - Manohar Lal / ANI ]**

**CB/ADARSH/0409**

**SHUKLA MP-II 26.12.2025**

**BANGLA - HASINA - MINORITIES**

Bangladesh's deposed Prime Minister Sheikh Hasina has said that Muhammad Yunus-led interim government is perpetrating unspeakable atrocities against non-Muslims in Bangladesh. The 78-year-old Awami League leader also said that the current ruling group, which has seized power illegally, is setting horrific precedents such as burning religious minorities to death, in an apparent reference to the lynching of a Hindu man in Bangladesh last week. In her message on the occasion of Christmas yesterday, Ms. Hasina accused the Yunus government of interfering with the freedom of people of all religions and communities to practice their own faiths. She firmly believes that the people of Bangladesh will not allow this dark time to continue any longer, she said.

The Hindu population in Bangladesh has been affected by a series of incidents against minority communities in the country after the ouster of Hasina government in August last year. Last week, a 25-year-old Hindu worker was lynched by a mob in Mymensingh city.

**CB/PTI/0452**

**SHUKLA MP-II 26.12.2025**

**WOMEN'S T20 CRICKET**

In Women's Cricket, third T20 International between India and Sri Lanka will be played at Greenfield International Stadium, Thiruvananthapuram today. The match will start at 7 pm. The hosts have taken 2-0 lead in the five match series. India defeated Sri Lanka by eight wickets in the first game on Sunday and won the second game by seven wickets on Tuesday in Visakhapatnam.

**CB/VIKAS/NET/0428**

**SHUKLA MP-I 26.12.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions today in parts of Delhi, Haryana, Chandigarh, Punjab, Chhattisgarh, Jharkhand and West Rajasthan. Places over Uttar Pradesh, Bihar, Sub-Himalayan West Bengal, Sikkim and Uttarakhand are expected

to experience a cold day today. According to the Met Department, dense to very dense fog conditions will prevail during the day over Delhi, Haryana, Chandigarh, Arunachal Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Odisha, Sikkim, West Bengal and the north-eastern region.

Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 292 as of 6 AM this morning.

**PRIYA/0629**